క్లుప్తంగా

నిధులు మంజూరు చేయాలని వినతి



ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు వినతిపత్రం అందిస్తున్న రవీందర్‌నాయక్

ఆమనగల్లు: మేడిగడ్డ తండాలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆదివారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను సర్పంచ్ అమర్‌సింగ్‌తో కలిసి రవీందర్‌నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడిగడ్డ తండాలో సీసీ రోడ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ విషయంలో సత్వరమే స్పందించి నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని వారు ఎమ్మెల్యేతో మొర పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాండునాయక్, రాములునాయక్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

తుర్కయంజాల్: కమ్మగూడలోని నవభారత్ కాలనీలో పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం యాగశాల ప్రవేశం. మంటప పూజలు, అవాహిత దేవతామూర్తుల మూల మంత్ర జపం హవనములు, ధాన్యాధివాసం, 81 కలశములతో అమ్మవారి విగ్రహానికి మహా స్నపనము, అనేక రకాల పుష్పాలతో అమ్మవారికి శయ్యాధివాసం వంటివి నిర్వహించారు. సోమవారం పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

దండుమైలారం మాజీ సర్పంచ్ చీమల జగన్నాథం



సమావేశంలో నాయకులు, కార్యకర్తలతో జగన్నాథం

తుర్కయంజాల్: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుఖాయమని దండుమైలారం మాజీ సర్పంచ్ చీమల జగన్నాధం అన్నారు. ఆదివారం 10వ వార్డు అధ్యక్షుడు నల్లవెల్లి కార్తీక్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి వల్లే మున్సిపాలిటీలోని ప్రతీ కాలనీ అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాల వల్ల ప్రతీ పేద కుటుంబం లబ్ధి పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెవుల దశరథ, కొమ్మని దయానంద్, చెక్క బాలనర్సింహా, మల్లయ్య, మేతరి అశోక్, చెక్క నరేందర్, సుధాకర్, తావుల జగన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు జోనల్ స్థాయి పోటీలు

యాచారం: ఈ నెల 29, 30 తేదీల్లో ఇబ్రహీంపట్నంలోని గురుకుల విద్యాపీఠ్‌లో ఎస్‌జీఎఫ్ 67వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తారని ఇన్‌చార్జి దేవదాసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మండలాలకు చెందిన అండర్–14, అండర్–17 విభాగాల్లో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, తదితర క్రీడా పోటీలు నిర్వహించబడుతాయని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు పూర్తి వివరాలకు 9866691079, 9701505657, 9704038738 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని కోరారు.

ఆలయాల్లో ప్రత్యేకపూజలు



పూజలో సీఐ చరమందరాజు, ఎస్ఐ బాల్‌రాం

ఆమనగల్లు: పట్టణంలోని శ్రీ కంత మహేశ్వర దేవాలయం, పోచమ్మ దేవాలయం, ఈదమ్మ దేవాలయాల్లో ఆదివారం గౌడ సంక్షేమసంఘం, శ్రీ కృష్ణ యాదవసంఘం, వడ్డెరసంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాలను బోనాల సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీ కంత మహేశ్వర దేవాలయంలో బీఆర్ఎస్ నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, నల్గొండ జిల్లా విజిలెన్స్ సీఐ గజ్జె చరమందరాజు, కల్వకుర్తి తాలుకా గౌడసంఘం అధ్యక్షుడు చుక్క అల్లాజీగౌడ్, ఉపాధ్యక్షుడు గంగారవీందర్, మండల అధ్యక్షుడు చుక్క నిరంజన్‌గౌడ్, దూసకంటి యాదయ్య, పల్లె నారాయణ, కుమార్‌గౌడ్, సతీశ్‌గౌడ్, బాలకృష్ణ, రాఘవేందర్, పోచమ్మ దేవాలయంలో ఎస్ఐ బాల్‌రాం, కౌన్సిలర్ బైకని యాదమ్మ, జనిగల గిరియాదవ్, బైకని శ్రీశైలంయాదవ్, వెంకటేశ్, అశోక్, వెంకట్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



ఉట్టిపడిన ఆధ్యాత్మిక శోభ

తుర్కగూడ గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి. మహిళలు పోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.
– ఇబ్రహీంపట్నం



ఘనంగా తీజ్ పండగ

తుర్కయంజాల్‌లో గిరిజనుల సంస్కృతి, సంప్రదాయానికి ఉట్టిపడే విధంగా తీజ్ ఉత్సవాలను నిర్వహించుకున్నారు. దీనికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరయ్యారు.
– తుర్కయంజాల్

రోడ్డంతా.. గుంతలమయం

- ఇబ్బందుల్లో వాహనదారులు
- సీసీ రోడ్లుపై పగుళ్లు
- ప్రమాదాలకు నెలవుగా మారిన రహదారి



ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట సీసీ రోడ్డుకు ఏర్పడిన గుంత



దర్గా ఎదుట పాడైన రహదారి

యాచారం: అది నాగార్జునసాగర్–హైదరబాద్ రహదారి. యాచారం మండల కేంద్రంలోని సీసీ రోడ్డుపై ప్రయాణం నరకంగా మారింది. పలు చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. గత ఐదేళ్ల క్రితం యాచారం పీఏసీఎస్ కార్యాలయం నుంచి గాండ్లగూడెం వరకు రోడ్డుకు ఇరువైపులా వైట్ సీసీ రోడ్డు వేశారు. అప్పుడు ఆ రోడ్డుకు 25 ఏళ్ల వరకూ ఢోకా ఉండదని రోడ్డు భవనాల శాఖ అధికారులు, స్థానికులు అనుకున్నారు. కానీ పదేళ్లు కూడా పూర్తి కాకుండానే సీసీ రోడ్డుపై పలు చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. వాహనదారులు ఆవైపుగా వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు చెబుతున్నారు. సీసీ రోడ్డుపై దాదాపు 10 చోట్లకు పైగా గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా తయారైంది. ఇక్కడ నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. గుంతలు ఉన్న చోట వాహనాలు అదుపు తప్పుతున్నాయి, ప్రమాదాలు సంభవిస్తున్నాయి. నిత్యం ఎదో ఒక చోట అక్కడ ఉన్న గుంతలో వాహనాలు పడి ప్రమాదాలకు నెలవుగా మారింది. రోడ్డు భవనాల అధికారులు వెంటనే స్పందించి గుంతల పడిన సీసీ రోడ్డుపై మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

తుర్కయంజాల్: 9 ఏళ్లుగా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం పురపాలక సంఘం పరిధి ఇంజాపూర్‌కు చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు రమావత్ కళ్యాణ్ నాయక్, బొక్క రవీందర్ రెడ్డి, బొక్క గౌతమ్ రెడ్డి, బొక్క గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యం



ఎన్నికైన సత్యానికి ధ్రువపత్రం అందజేస్తున్న యాదయ్య

ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బొల్ల యాదగిరి

తలకొండపల్లి: రాజ్యాధికారం లక్ష్యంగా ముదిరాజ్‌లు పనిచేయాలని ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు బొల్ల యాదగిరి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని దేవుని పడకల్‌లో ముదిరాజు సంఘం మండలాధ్యక్షుడు బొల్ల యాదగిరి సమక్షంలో మండల ఉపాధ్యక్షుడిగా సత్యాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సత్యాన్ని సన్మానించి ధ్రువపత్రాన్ని అందజేశారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ ముదిరాజుల ఆర్థికాభివృద్ధికి రూ.1,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి వారి ప్రగతికి తోడ్పాటు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సబ్సిడీ పథకాలను ముదిరాజులతో పాటు, మత్స్యకారులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల పరిధిలోని మత్స్యకారుల సొసైటీలన్నీ ముదిరాజు సంఘాల నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రామస్వామి, జంగయ్య, వెంకటయ్య, శ్రీరాములు, కృష్ణయ్య, నరసింహ, లక్ష్మయ్య, సత్యం, వెంకటేశ్, యాదయ్య, రవి, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

వర్తకులకు అండగా నిలుస్తా

- నాలుగోసారి ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలో వర్తకులకు అన్నివిధాల అండగా ఉంటానని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. వర్తక వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఇబ్రహీంపట్నంలోని ఆర్యవైశ్య భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో రోడ్ల వెడల్పు సందర్భంగా దుకాణదారులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అందరి వ్యాపారాల సాఫీగా సాగితేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలతో కలివిడిగా వ్యాపారులుంటారని, వారి నోటి మాట మైళ్ల దూరం పయనిస్తుందన్నారు. త్వరలో జరుగబోయే ఎన్నికల్లో నాలుగోసారి తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, వర్తక సంఘం ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు, మార్కెట్ డైరెక్టర్ ఎం. కిరణప్ప, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్‌గుప్తా, మల్లప్ప, ధీరేశప్ప, నారాయణ, కసరమోని మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: రావిచేడ్ గ్రామానికి చెందిన మల్లుంకార్ పెంటాజీ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడనే విషయాన్ని ఎంపీటీసీ గోపాల్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లాడు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ వెంటనే, సీఎం సహాయ నిధి నుంచి రూ.5 లక్షల ఎల్‌వోసీని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం బాధితుడికి నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నారు.

కాంగ్రెస్ పాలనతోనే పేదలకు న్యాయం



వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు: కాంగ్రెస్ పాలనతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పార్టీ డిక్లరేషన్ ఉంటుందని ఆయన చెప్పారు. కాట్రావత్ తండా, కొర్ర తండాలలో ఆదివారం సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. కొర్రతండాలో మినరల్ వాటర్‌ప్లాంట్‌లను ఆయన ప్రారంభించారు. కాట్రావత్‌తండాలో సేవాలాల్ గుడి నిర్మాణానికి రూ. ఒక లక్ష గిరిజన నాయకులకు అందజేశారు. ఆయా తండాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురికి రూ.5 వేలు చొప్పున ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఆయా తండాల్లో జరిగిన సభల్లో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ హంసీరాంలాల్, మాజీ సర్పంచ్ చందర్‌నాయక్, దశరథ్‌నాయక్, శంకర్, నంద్య, లక్కునాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు అనిల్, దశపతి, పవన్, శివ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఘన సన్మానం



తలకొండపల్లిలో తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ నిర్మల

తలకొండపల్లి: మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌ను, ఎంపీపీ తిర్మణి నిర్మలశ్రీశైలంగౌడ్ శనివారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. తలకొండపల్లి మండల తహసీల్దార్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తహసీల్దార్‌గా కె.వి రంగారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీతో పాటు, గౌడసంఘం తాలూకా కన్వీనర్ మొక్కురాల అశోక్‌గౌడ్, ఎంపీటీసీలు, అధికారులు, నాయకులందరు పూలమాలలు, శాలువా కప్పి తహసీల్దార్‌ను సన్మానించారు. ఉద్యోగరీత్యా వివిధ గ్రామాలు, జిల్లాలు మారాల్సివస్తోందని ఎంపీపీ పేర్కొన్నారు. నిజాయితీగా పని చేస్తూ, సకాలంలో ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించినట్లైతే ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు. ఎంపీటీసీల సంఘం మండలాధ్యక్షుడు రమేష్, శ్రీశైలంగౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలోనే ఆటంకం

దరఖాస్తుదారులకు సమాచారం ఇవ్వకుండానే 'గృహలక్ష్మి'విచారణ

ధారూరు: గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్నవారికి సమాచారం ఇవ్వకుండా విచారణ చేపట్టడం సరికాదని రాంపూర్ తండా సర్పంచ్ పాండునాయక్ ఆదివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పొలం పనులకు వెళ్లిన తర్వాత దరఖాస్తులు తీసుకుని వచ్చి విచారణ చేయడం సరికాదన్నారు. విచారణ చేపట్టకున్నా చేసినట్లు రికార్డుల్లో పొందుపరుస్తున్నారని ఆరోపించారు. తాము అభ్యంతరం చేసినా పట్టించుకోవడం లేదన్నారు. దరఖాస్తుదారుల సమక్షంలోనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బాలికల ఉన్నత పాఠశాలలో ఓటు నమోదు, మార్పులు, చేర్పులపై ఆదివారం బూత్ లెవల్ అధికారులు నిర్వహించిన కార్యక్రమంలో, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులందరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ప్రత్యేక ఓటరు సవరణలో భాగంగా, వచ్చే నెల 2, 3వ తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు. మార్పులు చేర్పులకు సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, రాజేశ్, భానుకిరణ్, రవి, విజయ్ రాథోడ్, శ్రీకాంత్, మహేశ్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.



ఓటరు నమోదులో పాల్గొన్న నాయకులు, అధికారులు

మల్లికార్జున ఖర్గేకు సన్మానం



వినతిపత్రం ఇస్తున్న చంద్రశేఖర్‌గౌడ్

ఇబ్రహీంపట్నం: చేవెళ్ల ప్రజాగర్జన సభకు హాజరైన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆదివారం నోవాటెల్ హోటల్‌లో జిల్లా నాయకుడు ఐసి చంద్రశేఖర్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి, బొకె ఇచ్చి సన్మానించారు. ఖర్గే విడుదల చేసిన ఎస్సీ, ఎస్టీల డిక్లరేషన్ గురించి కొనియాడారు. అనంతరం అతనిని అభినందించారు. వచ్చే ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఖర్గేను కోరారన్నారు.

నిరుపేద ఇంటి నిర్మాణానికి చేయూత



ఇంటి నిర్మాణానికి సిమెంట్, ఇసుక అందజేసిన జెడ్పీటీసీ

తలకొండపల్లి: నిరుపేద ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశు చేయూత నందించాడు. లింగరావుపల్లికి చెందిన అంజయ్య ఇటీవల నూతన ఇంటి నిర్మాణం చేపట్టాడు. డబ్బులు లేకపోవడంతో మధ్యలోనే నిలిపి వేశాడు. మండల కో ఆప్షన్ ఇమ్రాన్ సహకారంతో విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ వెంకటేష్ ఆదివారం ట్రస్టు సభ్యులచే అంజయ్య ఇంటి నిర్మాణానికి సిమెంట్, స్టీల్, ఇసుక, కాంక్రీట్, తదితర మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసురెడ్డి, సర్పంచ్ ఎల్లమ్మ, తిరుపతయ్య, ఉప సర్పంచ మణికంఠ, బ్లడ్ క్యాంపు చైర్మన్ అంజిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమస్యల బుక్‌లెట్ ఆవిష్కరణ



బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నేతలు

ఇబ్రహీంపట్నం: ఎస్‌డబ్ల్యుఎఫ్ అధ్యయన కమిటీ రిపోర్టు ప్రతిపాదనల అంశాలపై రూపొందించిన బుక్‌లెట్‌ను ఆదివారం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు ఎస్ కృష్ణ, యాదయ్య, జంగయ్య, దిలీప్‌లు మాట్లాడుతూ ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనానికి ముందు పరిష్కరించాల్సిన 2 పేస్కేల్స్, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయాలు, కార్మిక సంఘాలను అనుమతించడం, సీసీఎస్, పీఎఫ్, ఎస్‌బీటీ, ఎస్ఆర్‌బీఎస్‌ల బకాయిల చెల్లింపులు తదితర అంశాలపై స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యయనం చేసి పలు వినతిప్రతాలను అధికారులకు అందజేశారన్నారు. దీనికి సంబంధించిన పత్రాలతో బుక్‌లెట్‌ను తయారు చేశామని, కార్మికులు చైతన్యం అయ్యేందుకు ఈ బుక్‌లెట్ ఉపయోగపడుతుందన్నారు. ఈ బుక్‌ను రూ. 5 చొప్పున విక్రయిస్తున్నట్లు చెప్పారు.

సేవా కార్యక్రమాలే లయన్స్‌క్లబ్ లక్ష్యం



ఆమనగల్లులో అన్నదానం ప్రారంభిస్తున్న జూలూరి రమేశ్

జిల్లా చైర్మన్ జూలూరి రమేశ్

ఆమనగల్లు: సేవా కార్యక్రమాలే లయన్స్‌క్లబ్ లక్ష్యమని జిల్లా చైర్మన్ జూలూరి రమేశ్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్‌క్లబ్‌లు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆదివారం వీల్స్ ఆన్ మీల్స్ భాగంగా లయన్ కొత్త శంకరయ్య స్మారకార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జూలూరి రమేశ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల నిర్వహణలో ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆదర్శంగా నిలిచిందన్నారు. లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్‌లు బికుమాండ్ల యాదయ్య, అర్థం మనోహర్, చంద్రశేఖర్, కసిరెడ్డి రాంరెడ్డి, పీఆర్‌ఓ పాషా, కోశాధికారి కొర్వి వెంకటయ్య, సభ్యులు రాంరెడ్డి, కొండల్‌రెడ్డి, పాపిశెట్టి రాము, పాండురెడ్డి, బికుమాండ్ల వెంకట్, నిర్వాహకులు సాయికళ్యాణ్, సాయికృష్ణ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్



ఐమాక్స్ లైట్ల ఏర్పాటు పనులను ప్రారంభిస్తున్న దశరథ్‌నాయక్

కడ్తాల్: ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని, జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మైసిగండి గ్రామంలోని తుల్జాభవానీ ఆలయం వద్ద, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో, రూ.1.50 లక్షల నిధులతో ఏర్పాటు చేయనున్న ఐమాక్స్ లైట్ల ఏర్పాటుకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ఆధ్యాత్మికతో మానసిక ప్రశాంతత నెలకొంటుందని, ఆలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులసీరాంనాయక్, మాజీ ఎంపీటీసీ సక్రి, ఉప సర్పంచ్ రాజారాం, దుద్యానాయక్, ఛత్రునాయక్, జవహర్‌లాల్, హీరాసింగ్ పాల్గొన్నారు.